**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15 .10.2017.**

# <u>పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు-2017</u>

***ది.17.10.2017న 'వ్యాసరచన, వక్తృత్వ మరియు పెయింటింగ్ పోటీలు***

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ విజయవాడ నగర కమీషనరేట్ పరిధిలో అవగాహన ర్యాలీలు, పోలీస్ శాఖలో వివిధ విభాగాల పనితీరును వివరించేందుకు ప్రదర్శనలు, వివిధ ప్రదేశాల్లో బ్యానర్లు మరియు పోస్టర్లను ప్రదర్శించడం, పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు, కళాశాల మరియు పాఠశాలల విద్యార్ధులకు పోలీస్ శాఖకు అనుబంధమైన వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ మరియు కార్టున్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే "ఓపెన్‌హౌజ్" కార్యక్రమాలు, రక్తదాన శిభిరాలు, పోలీస్ శాఖకు అనుబంధమైన చిత్రాలు మరియు స్లైడ్స్ ప్రదర్శించడం మరియు మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబాల ప్రయోజనాలు, పరామర్శలు మరియు ఇతర సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.

వారోత్సవాల్లో భాగంగా ది. 17. 10. 17న విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్.ఏ.సి. పంక్షన్ హాల్ నందు ఉదయం 8.30 గంటలకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న వివిధ కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఈ క్రింది తెలియజేసిన వక్తృత్వ, వ్యాసరచన మరియు పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

1) "నేరాల నియంత్రణ, నివారణలో సాధరణ ప్రజల సహకారం-ప్రాధాన్యత"
2) "పురోగమిస్తున్న ప్రస్తుత సమాజంలో పోలీస్ భాగస్వామ్యం-భవిష్యత్ పోలీస్ దిశా నిర్ధేశం"
3) "రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసుల పాత్ర-ప్రమాదాల నివారణ మీరిచ్చే సలహాలు"
4) "పెరుగుతున్న సైబర్ దాడుల నేపథ్యంలో టెక్నో పోలీసింగ్ (సైబర్ పోలీసింగ్) ఆవశ్యకత"
5) "సామాజిక మాధ్యమాల అనుసంధానంగా పెచ్చరిల్లుతున్న నేరాలు-సవాళ్ళు, సూచనలు"
6) " సమాచార సాంకేతిక విప్లవ యుగంలో సాంప్రదాయ పోలీసింగ్ పద్దతులపై విమర్శలు-దిద్దుబాటుకై తీసుకోవాల్సిన చర్యలు"
7) "శ్రుతి మించుతున్న ఆన్‌లైన్ గేమింగ్ (బ్లూవేల్ తదితరాలు) వ్యవహార శైలి"పై అభిప్రాయ వ్యక్తీకరణ"
8) "సమాజ సేవలో పోలీసుల పాత్ర"

-- xx --